పారిశ్రామిక విధాన తీర్మానాలు.. అభివృద్ధి నిర్దేశాలు

పారిశ్రామిక విధానం- మార్పులు

పారిశ్రామిక రంగం (INDUSTRIAL SECTOR) : ఆర్థిక వ్యవస్థలో వివిధ వస్తువుల ఉత్పత్తి తయారీతో సంబంధం కలిగిన రంగాన్ని పారిశ్రామిక రంగం అంటారు.

పారిశ్రామిక విధానం (INDUSTRIAL POLICY): పారిశ్రామికీకరణకు అవసరమైన సిద్ధాంతాలను నిబంధనలను వ్యూహాలను రూపొందించే విధానాన్ని 'పారిశ్రామిక విధానం' అంటారు.

పారిశ్రామికీకరణ (INDUSTRIALISATION): దేశంలో లభ్యమవుతున్న ముడి సరుకులను ఉత్పత్తి ప్రక్రియలో వినియోగించి ఉత్పాదక వస్తువులను తయారు చేయడాన్ని పారిశ్రామికీకరణ అంటారు.

- బ్రిటిష్ పాలన కాలంలో భారత సంప్రదాయ పరిశ్రమలు దెబ్బతిన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలో సమకాలీన పరిశ్రమలతోపాటు భారీ పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు.
- 1944లో ప్రభుత్వం, ప్రణాళిక అభివృద్ధి విభాగాన్ని ఏర్పాటు చేసింది.
- 1945 ఏప్రిల్ 21న పారిశ్రామిక విధాన ప్రకటన కూడా చేసింది.
- స్వాతంత్ర్యం లభించిన తరువాత భారత ప్రభుత్వం అనుసరించిన భారత పారిశ్రామిక విధాన తీర్మానాల మౌలిక స్వభావానికి 1945లో నాంది పలికింది.

పారిశ్రామిక విధాన తీర్మానాలు

- పారిశ్రామికాభివృద్ధిలో ప్రభుత్వ పాత్ర, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల స్థానం చిన్న, పెద్ద తరహా పరిశ్రమల పాత్ర, విదేశీ మూలధనం పాత్రలను ప్రకటించే దాన్ని పారిశ్రామిక విధాన తీర్మానంగా చెప్పవచ్చు.
- పారిశ్రామికాభివృద్ధి క్షేత్రంలో సాధించవలసిన లక్ష్యాలు, ఆ లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలను తెలియజేసే పత్రాన్ని పారిశ్రామిక విధాన తీర్మానం అంటారు.

1948 పారిశ్రామిక విధాన తీర్మానం

- స్వాతంత్ర్యం తర్వాత భారత ప్రభుత్వం ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించాలని నిర్ణయించి పారిశ్రామికాభివృద్ధికి పునాది వేసింది.
- మొదటి పారిశ్రామిక మంత్రి డాక్టర్ శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ మొదటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని 1948, ఏప్రిల్ 6న ప్రకటించారు.
- భారత ఆర్థిక వ్యవస్థ మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కావడం వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పాత్రను స్పష్టం చేసింది.

లక్ష్యాలు

- ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం.
- ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడం
- వనరులను సద్వినియోగం చేసుకోవడం
- అందరికి ఉపాధి అవకాశాలను కల్పించడం
- ఆదాయ – సంపద వ్యత్యాసాలను తొలగించడం

పరిశ్రమల వర్గీకరణ: 1948 తీర్మానం పరిశ్రమలను 4 రకాలుగా వర్గీకరించింది.

1. **ప్రభుత్వ ఏకస్వామ్యాలు:** దేశ రక్షణ, ఆయుధ ఉత్పత్తి, ఆయుధ సామగ్రి, అణుశక్తి, రైల్వేలు మొదలైనవి ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.
2. **ప్రభుత్వ అజమాయిషీలోని పరిశ్రమలు:** భారీ యంత్రాలు, యంత్ర పరికరాలు – ఎరువులు, పంచదార, సిమెంట్, కాగితం, ఆటోమొబైల్స్ మొదలైన 18 పరిశ్రమల్లో ప్రైవేట్ రంగాన్ని అనుమతించినప్పటికీ ప్రభుత్వ అజమాయిషీ ఉంటుంది.
3. **మిశ్రమ రంగంలోని పరిశ్రమలు:** టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్‌లెస్, ఇనుము–ఉక్కు–బొగ్గు విమానాల ఉత్పత్తి, నౌక నిర్మాణం, మినరల్ ఆయిల్ మొదలగు 6 పరిశ్రమలు. వీటిని 10 సం.ల వరకు ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తారు. 10. సం.ల తర్వాత జాతీయం చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. వీటిలో దేనినైనా ప్రభుత్వమే కొత్తగా స్థాపించవచ్చు కూడా.

ఇతర పరిశ్రమలు: పై మూడు వర్గీకరణలో లేనివి దీని కిందకు వస్తాయి. ఇవి పూర్తిగా ప్రైవేట్ రంగాలకు, సహకార సంఘాలకు ఇచ్చారు.

సమీక్ష

- 1948 పారిశ్రామిక విధాన తీర్మానాన్ని భారత ప్రభుత్వం క్రమబద్ధంగా రూపొందించింది. పరిశ్రమల విషయంలో ప్రభుత్వం తన వైఖరిని తెలియజేసింది. కానీ పరిశ్రమల వర్గీకరణ, స్పష్టంగా, నిర్దిష్టంగా లేదు.
- జాతీయీకరణ అంటే 10 సం,ల తర్వాత జాతీయం చేయవచ్చు అనేది ప్రైవేట్ రంగాన్ని నిరుత్సాహపరిచింది.
- అయినప్పటికీ 1948 తీర్మానం ప్రణాళిక రచనకు పూర్వం కాబట్టి పారిశ్రామికీకరణకు/ వృద్ధికి సంబంధించి పునాది వేసిందని చెప్పవచ్చు.

1956 పారిశ్రామిక విధాన తీర్మానం

- 1948 పారిశ్రామిక విధాన తీర్మానం అమల్లోకి వచ్చిన తర్వాత అనేక సంఘటనల దృష్ట్యా అంటే రాజ్యాంగ రచన పూర్తయి ప్రాథమిక హక్కులు ఆదేశ సూత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం.
- ప్రణాళిక రచనకు పూనుకొని 1956 వరకు మొదటి ప్రణాళిక పూర్తి చేయడం.
- భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తూ రెండో ప్రణాళికను సిద్ధం చేయడం వల్ల 2 సం.ల ముందుగానే రెండో పారిశ్రామిక విధాన తీర్మానాన్ని 1956 ఏప్రిల్ 30న ప్రకటించింది.

లక్ష్యాలు

- పారిశ్రామికీకరణ ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం.
- భారీ పరిశ్రమల స్థాపన, విస్తరణ, అభివృద్ధి చేయడం.
- చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వడం.
- ప్రభుత్వ రంగాన్ని విస్తరింపజేయడం.
- అభివృద్ధికరమైన సహకార రంగాన్ని నిర్మించడం.
- ఆదాయ –సంపద అసమానతలను ప్రాంతీయ వ్యత్యాసాలను తగ్గించడం.
- విదేశీ మూలధన ప్రాముఖ్యతను గుర్తించడం.
- సామ్యవాద రీతి సమాజ స్థాపన.
- ఈ లక్ష్యాల సాధన వల్ల ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి.
- ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుంది.

పరిశ్రమల వర్గీకరణ

- 1956 తీర్మానం పరిశ్రమలను మూడు జాబితాలుగా విభజించింది.

మొదటి జాబితా (ఎ): ప్రభుత్వ ఏకస్వామ్య పరిశ్రమలు. దీనిలో 17 పరిశ్రమలు ఉన్నాయి.

- ఆయుధ ఉత్పత్తి, ఆయుధ సామగ్రి, అణుశక్తి, ఇనుము–ఉక్కు, బొగ్గు, భారీ యంత్రాలు, విద్యుత్ పరికరాలు, టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్‌లెస్ పరికరాలు, రాగి, సీసం, జింక్ మొదలైనవి.
- వీటిని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సీపీఎస్ఈ) అంటారు.
- వీటిలో ప్రైవేట్ రంగానికి స్థానం లేదు / ఉండదు.
- ఈ జాబితాలోని ఆయుధ ఉత్పత్తి సామగ్రి అణుశక్తి, రైల్వేలు, విమానయానం, పరిశ్రమలు మాత్రం ప్రభుత్వ ఏకస్వామ్యంలో ఉంటాయి.
- మిగిలిన 13 పరిశ్రమల్లో ప్రభుత్వం కొత్త సంస్థల స్థాపన గాని, ప్రైవేట్ సంస్థల సహకారం గాని కోరవచ్చు.

రెండో జాబితా (బి) : మిశ్రమ రంగ పరిశ్రమలు/ ప్రభుత్వ అజమాయిషీ పరిశ్రమలు.

- వీటిలో 12 రకాల పరిశ్రమలు ఉంటాయి.
- ఎ–జాబితాలో చేర్చని గనులు, నాన్‌ఫెర్రస్ లోహాలు, అల్యూమినియం, యంత్ర పరికరాలు, ఫెర్రో మిశ్రమాలు, రసాయనాలు, యాంటీ బయాటిక్స్, అత్యవసర మందులు, ఎరువులు, సింథటిక్ రబ్బరు, రసాయనిక గుజ్జు, రోడ్డు రవాణా, నీటి రవాణాలను ప్రభుత్వం గాని, ప్రైవేట్ వారు గాని స్థాపించవచ్చు.
- ఈ జాబితాలోని పరిశ్రమలను ప్రభుత్వం క్రమ క్రమంగా తన యాజమాన్యం కిందకు తెస్తుంది.
- కొత్త సంస్థలను ప్రభుత్వం స్థాపించవచ్చు.
- ప్రైవేట్ రంగం కొత్త సంస్థల ఏర్పాటు, పాత సంస్థల విస్తరణకు అవకాశం ఉంటుంది.

మూడో జాబితా(సి) : పై ఎ, బి, జాబితాలో లేనివి. ఇవి పూర్తిగా ప్రైవేటు రంగానికి వదిలివేసిన పరిశ్రమలు. అవసరమైతే/అత్యవసరమైతే ప్రభుత్వం వీటిని కూడా స్థాపించవచ్చు.

- ఈ తీర్మానం కూడా చిన్న పరిశ్రమల ప్రాధాన్యతను, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం. యాజమాన్యంలో కార్మికులను భాగస్వామ్యం చేయడం, సాంకేతిక పరిజ్ఞాన శిక్షణను ఇవ్వడం గుర్తించింది.

ప్రాధాన్యం

- 1948 తీర్మానం కంటే 1956 పారిశ్రామిక విధాన తీర్మానం విస్తృతమైనది. సరళమైనది.
- 1956 తీర్మానం భారతదేశానికి ఆర్థిక రాజ్యాంగం వంటిది.
- ఇది పరిశ్రమలను స్పష్టంగా, నిర్దిష్టంగా విభజించింది.
- ఇది ప్రభుత్వ రంగ విస్తరణ ద్వారా సామ్యవాద రీతి సమాజ స్థాపనకు దోహద పడింది.
- దీనిలో జాతీయీకరణ అనే ప్రస్తావన లేదు.
- ఇది సహాయం చేయడంలో ప్రభుత్వ ప్రైవేట్ రంగాల మధ్య విచక్షణ చూపలేదు.

విమర్శ

- పరిమిత ద్రవ్య వనరులు భారత ఆర్థిక వ్యవస్థపై మరింత భారం మోపగలదని యూజిన్ బ్లాక్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ రంగాన్ని సీనియర్ వాటాదారులుగా, ప్రైవేటు రంగాన్ని జూనియర్ వాటాదారులుగా పేర్కొంది.
- ప్రభుత్వం ఎప్పుడైనా ఏ జాబితాలోని పరిశ్రమనైనా స్థాపించవచ్చు అనేది ప్రైవేటు వ్యక్తులను నిరుత్సాహపరిచింది.
- ఈ తీర్మానానికి 1970, 1973, 1975లో కొన్ని సవరణలు చేశారు. ప్రధానంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానానికి సంబంధించినది.

1973 పారిశ్రామిక విధాన తీర్మానం

- పారిశ్రామిక విధాన తీర్మానం –1978లో కీలక పరిశ్రమలు (CORE INDUSTRIES) అనే భావనను ప్రవేశ పెట్టారు.
- దీనిలో 6 రకాల పరిశ్రమలను గుర్తించారు.

ఎ) ఇనుము–ఉక్కు బి) బొగ్గు
సి) సిమెంట్ డి) ముడి చమురు
ఇ) చమురు శుద్ధి ఎఫ్) విద్యుత్

వీటిని ప్రాథమిక పరిశ్రమలు అంటారు.

- అవస్థాపన పరిశ్రమలు (Infrastructure Industries) అని కూడా అంటారు.
- దీనిలో /ఈ విధానంలో/ ఈ తీర్మానంలో ఉమ్మడి రంగం అనే భావనను ప్రవేశ పెట్టారు.
- ఈ భావన కేంద్ర రాష్ట్రాలు, ప్రైవేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని అనుమతిస్తుంది.
- సాంకేతిక బదిలీ ద్వారా ఎఫ్‌డీఐలను 26 శాతం వరకు మొదటి సారి అనుమతించారు.
- దీనిలో దేశంలోకి ఎంఎన్‌సీల రాక ప్రారంభమైంది. ఫెరా 1973(ఫారిన్–ఎక్స్చేంజ్ రెగ్యులేషన్ చట్టం 1973) ఆమోదించారు.
- పారిశ్రామిక విధాన ప్రకటన 1973 ను కఠినమైన చట్టం అని కూడా అంటారు.
- పారిశ్రామిక విధాన తీర్మానం 1973 జాయింట్ సెక్టార్‌కి ప్రాధాన్యం ఇచ్చింది.
- 1973 పారిశ్రామిక విధాన తీర్మానంలో దత్ కమిటీ సిఫారసులపై ఉమ్మడి రంగానికి ప్రాధాన్యం ఇస్తూ అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని అనుమతించింది.



పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008

ప్రాక్టీస్ బిట్స్

1. ఆర్థిక వ్యవస్థలో వివిధ వస్తువుల ఉత్పత్తి తయారీలో కలిగిన రంగాన్ని ఏమంటారు?
ఎ) పారిశ్రామిక రంగం
బి) పారిశ్రామిక విధానం
సి) పారిశ్రామికీకరణ డి) పైవన్నీ
2. పారిశ్రామిక విధాన ప్రకటన మొదట ఎప్పుడు చేసింది?
ఎ) 1944 బి) 1945
సి) 1946 డి) 1948
3. కింది వారిలో మొదటి పరిశ్రమల మంత్రి ఎవరు?
ఎ) ఎస్.పి. ముఖర్జీ బి) ఎస్.ఎం. ముఖర్జీ
సి) పి.సి. ముఖర్జీ డి) డి.పి. ముఖర్జీ
4. మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 1948, ఏప్రిల్ 1
బి) 1956, ఏప్రిల్ 30
సి) 1948, ఏప్రిల్ 6
డి) 1946, మార్చి 15
5. 1948 తీర్మానం పరిశ్రమలను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
6. రెండో పారిశ్రామిక విధాన తీర్మానం ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 1948, ఏప్రిల్ 6
బి) 1956, ఏప్రిల్ 30
సి) 1966 డి) 1973
7. రెండో పారిశ్రామిక విధాన తీర్మానం పరిశ్రమలను ఎన్ని జాబితాలుగా విభజించారు?
ఎ) 2 బి) 3 సి) 4 డి) 5
8. 1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో రెండో జాబితాలోని పరిశ్రమల సంఖ్య ఎంత?
ఎ) 17 బి) 15 సి) 12 డి) 9
9. ఏ పారిశ్రామిక విధాన తీర్మానం భారతదేశానికి ఆర్థిక రాజ్యాంగం వంటిది?
ఎ) 1948 పారిశ్రామిక తీర్మానం
బి) 1956 పారిశ్రామిక తీర్మానం
సి) 1973 పారిశ్రామిక తీర్మానం
డి) 1977 పారిశ్రామిక తీర్మానం

సమాధానాలు

1–ఎ	2–బి	3–ఎ	4–సి
5–బి	6–బి	7–బి	8–సి
9–బి			

విద్య, ఉద్యోగ సమాచారం

జేఆర్ఎఫ్...

చండీగఢ్‌లోని డిఫెన్స్ జియోఇన్ఫర్మాటిక్స్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** జేఆర్ఎఫ్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** జూన్ 19, 20
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

తేజ్‌పూర్ యూనివర్సిటీలో...

తేజ్‌పూర్ యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎంటీఎస్, ఎల్‌డీసీ, యూడీసీ, ల్యాబొరేటరీ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 15
- **హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేదీ:** జూన్ 25
- **వెబ్‌సైట్:** https://tezunt.samarth.edu.in

హాల్‌లో...

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** సీఎంఎం ఇంజినీర్, మిడిల్ స్పెషలిస్ట్, జూనియర్ స్పెషలిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 7
- **వెబ్‌సైట్:** www.hal-india.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్–1 ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్

భారతదేశ సర్వేయర్‌గా మొదట ఎవరు నియమితులయ్యారు?

ప్రతిపక్ష పార్టీ హోదాకు 10 శాతం నిబంధన ఎందుకు?

- లోక్‌సభలో పుట్టగొడుల్లాగ పార్టీలు, చీలిక బృందాలు పుట్టుకొచ్చి ప్రతిపక్ష పార్టీ హోదా కోసం పోటీపడే పరిస్థితిని నివారించడం కోసం మొదటి స్పీకర్ మౌలాంకర్, లోక్‌సభలో రాజకీయ పార్టీలకు గుర్తింపు ఇవ్వడానికి కొన్ని నియమ నిబంధనలు రూపొందించారు.
- ప్రజాస్వామ్యం సరైన రీతిలో ఉండాలంటే పార్లమెంటులో సాధ్యమైనన్ని తక్కువ పార్టీలు ఉండాలని వీలైతే రెండు ప్రధాన పార్టీలు ఉండటం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు ప్రధాన పార్టీలే ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య సమతూకం ఏర్పడుతుందని మౌలాంకర్ భావించారు.
- మొదటి ప్రతిపక్ష నాయకుడని ఎ.కె. గోపాలన్‌ను పిలవ కూడదు.
- 1952 నుంచి 77 వరకు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి 'ప్రతిపక్ష పార్టీ' హోదా రాలేదు. (ఆ కాలంలో 10 శాతం సీట్లు వచ్చిన కాంగ్రేసేతర పార్టీ లేదు)
- లోక్‌సభ, రాజ్యసభల్లో 1969 వరకు ప్రతిపక్ష నాయకుడు లేడు. అదే విధంగా 1980 నుంచి 1989 వరకు కూడా ప్రతిపక్ష నాయకుడు లేడు. అదే విధంగా 15, 16 లోక్‌సభల్లో కూడా ఏ ప్రతిపక్ష పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదా లభించలేదు.
- 1967లో ఏర్పడిన నాలుగో లోక్‌సభలో మాత్రమే భారతదేశానికి తొలి ప్రతిపక్షనాయక హోదాను కల్పించారు. కాంగ్రెస్ పార్టీలో 1969లో చీలిక వచ్చింది. 60 మంది సభ్యులున్న కాంగ్రెస్ చీలిక వర్గం అయిన కాంగ్రెస్ 'O'ను ప్రతిపక్ష పార్టీగా, డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్‌ను ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించారు.
- 6వ లోక్‌సభ (1977) ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 10 శాతం కంటే ఎక్కువ సీట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల ద్వారా ప్రతిపక్ష హోదాను పొందింది. దాంతో అప్పటి కాంగ్రెస్ నాయకుడు వై.బి. చవాన్‌కు గుర్తింపు పొందిన ప్రతిపక్ష నాయకుడి హోదా లభించింది.

1. అతి పురాతనమైన పటాలు?
ఎ) సుమేరియన్లు
బి) బాబిలోనియన్లు
సి) మెసపటోమియన్లు
డి) చైనీయులు
2. ప్రపంచం గుండ్రని పళ్లెం మాదిరి ఉంటుందని చెప్పినవారు?
ఎ) సుమేరియన్లు
బి) బాబిలోనియన్లు
సి) మెసపటోమియన్లు డి) గ్రీకులు
3. మెరేటర్ ఏ దేశానికి చెందిన వాడు?
ఎ) హాలెండ్ బి) పోలెండ్
సి) గ్రీసు డి) ఇరాక్
4. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన భౌగోళిక సర్వేక్షణను పూర్తిచేసిన వారు?
ఎ) జార్జ్ ఎవరెస్ట్ బి) జేమ్స్ రెన్నెల్
సి) మెర్కేటర్ డి) లాంబ్టన్
5. కింది వాటిని జతపరచండి?

భూ వినియోగం	రంగులు
1) అడవులు	ఎ) ముదురు నీలం
2) సరిహద్దులు	బి) నలుపు
3) బంజర భూములు	సి) ముదురు, ఆకుపచ్చ
4) మహాసముద్రాలు	డి) లేత ఎరుపు

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ
డి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
6. కాంటూరు రేఖలు దేనికి సంబంధించినవి?
ఎ) దూరం బి) ఎత్తు
సి) రంగు డి) పొడవు
7. భారతదేశ పటాలను మొట్టమొదట తయారు చేసినది?
ఎ) జార్జ్ ఎవరెస్ట్
బి) విలియం లాంప్టన్
సి) జేమ్స్ లాంబ్టన్ డి) జేమ్స్ రెన్నెల్
8. ప్రత్యేక విషయానికి సంబంధించిన పటాలు?
ఎ) రాజకీయ పటాలు
బి) భౌగోళిక పటాలు
సి) విషయ నిర్దేశిత పటాలు
డి) భౌగోళిక, రాజకీయ పటాలు
9. ప్రాచీన పటాలకు ప్రసిద్ధి చెందిన వారు?
ఎ) సుమేరియన్లు బి) బాబిలోనియన్లు
సి) అరబ్బులు డి) గ్రీకులు
10. ప్రపంచానికి ప్రపంచపటాన్ని మొదట పరిచయం చేసినది?
ఎ) సుమేరియన్లు బి) బాబిలోనియన్లు
సి) అరబ్బులు డి) డచ్‌వారు

11. కింది వాటిని జతపరచండి?

1) PTO	ఎ) పోస్టాఫీసు
2) = = = =	బి) మట్టిరోడ్డు
3) ═══	సి) పోస్టల్ టెలిగ్రామ్ ఆఫీసు
4) ++++++	డి) తారు రోడ్డు
	ఇ) బ్రాడ్ గేజ్
	ఎఫ్) మీటర్ గేజ్

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
సి) 1–సి, 2–బి, 3–డి, 4–ఇ
డి) 1–సి, 2–బి, 3–డి, 4–ఎఫ్
12. కింది వాటిని జతపరచండి.

1) బ్రెజిల్	ఎ) కొకనా బీచ్
2) కర్ణాటక	బి) సతత హరిత అరణ్యాలు
3) ఆఫ్రికా	సి) సహారా ఎడారి
4) అంటార్కిటికా	డి) మంచుతో కప్పి ఉన్న ఖండం

ఎ) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి
బి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
సి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
13. కింది వాటిని జతపరచండి?

ప్రయాణ ప్రాంతాలు	దిక్కులు
1) మెహర్ హైదరాబాద్ నుంచి భోపాల్ వెళ్లాడు	ఎ) పడమర
2) అశోక్ లక్నో నుంచి చెన్నై వెళ్లాడు	బి) తూర్పు
3) రెజీనా ముంబై నుంచి భువనేశ్వర్ వెళ్లింది	సి) దక్షిణం
4) వేణు కోహిమా నుంచి జైపూర్ వెళ్లాడు	డి) ఉత్తరం

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి బి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ డి) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
14. సరిచూడండి.

ద్వీపాలు	ఖండాలు
1) క్రొంచ్ ద్వీపం	ఎ) యూరప్
2) పక్ష ద్వీపం	బి) ఆఫ్రికా
3) కుష్ ద్వీపం	సి) సౌదీ అరేబియా
4) జంబోద్వీపం	డి) భారతదేశం

ఎ) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
బి) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–ఎఫ్
15. జతపరచండి?

పట రూపకర్తలు	దేశాలు
1) మెర్కేటర్	ఎ) హాలెండ్
2) టాలమి	బి) ఈజిప్టు
3) అనాక్సిమాండర్	సి) గ్రీకు
4) హెరిడోటస్	డి) టర్కీ

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
సి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
డి) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి
16. కింది వాటిలో సరైనవి జతచేయండి?

1) 12వ శతాబ్దం	ఎ) అరబ్బులు
2) 14వ శతాబ్దం	బి) చైనీయులు
3) 15వ శతాబ్దం	సి) గ్లోబు ఆవిష్కరణ
4) 16వ శతాబ్దం	డి) ప్రక్షేపనం

ఎ) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
సి) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి
డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
17. కింది వాటిని జతపరచండి?

రంగులు	భూ వినియోగం
1) ముదురు ఊదా	ఎ) పర్వతాలు
2) తెలుపు	బి) ఖనిజాలు
3) లేత ఆకుపచ్చ	సి) గడ్డిభూములు
4) లేత ఎరుపు	డి) బంజరు భూములు

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
సి) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి
డి) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
18. మట్టి పలకలపై పటాల రూపకల్పన చేసింది?
ఎ) ఇరాన్ బి) ఇజ్రాయెల్
సి) ఇరాక్ డి) ఇటలీ
19. పట్టు వస్త్రంపై ప్రపంచ పటాన్ని రూపొందించినది?
ఎ) అరబ్బులు బి) గ్రీకులు
సి) చైనీయులు డి) డచ్‌వారు
20. దిక్కుల్లో ప్రధాన దిక్కు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం
సి) పడమర డి) తూర్పు
21. సర్వే ఆఫ్ ఇండియాను స్థాపించినవారు?
ఎ) డచ్‌వారు బి) ఫ్రెంచ్‌వారు
సి) బ్రిటిష్‌వారు డి) పోలెండ్
22. థీమాటిక్ పటాలు?
ఎ) విషయం ఆధారంగా రూపొందినవి
బి) పై నుంచి తీసిన చిత్రం
సి) ఊహా చిత్రాలు
డి) రంగులు వేసినవి
23. సిల్క్ పటాన్ని తయారు చేసినవారు?
ఎ) అరబ్బులు బి) గ్రీకులు
సి) చైనీయులు డి) డచ్‌వారు
24. సగటు సముద్ర మట్టం ఎత్తు?
ఎ) 1 మీటర్ బి) 0 మీటర్
సి) 0.1 మీటర్ డి) 0.001 మీటర్
25. అగ్నేయానికి ఎదురుగా ఉండే దిశ?
ఎ) వాయవ్యం బి) ఈశాన్యం
సి) నైరుతి డి) ఆగ్నేయం
26. కాంటూరు రేఖలు దూరంగా ఉంటే ఆ ప్రాంతంలో వాలు?
ఎ) లేదు బి) ఎక్కువ
సి) తక్కువ డి) చెప్పలేం
27. దేనిలో అనేక పటాలుంటాయి?
ఎ) మ్యాపు పుస్తకం బి) అట్లాస్
సి) టెక్స్ట్ బుక్ డి) నోట్‌బుక్
28. కొలంబస్ ఏ దిక్కుకు ప్రయాణం చేసి అమెరికాను చేరుకున్నాడు?
ఎ) తూర్పు వైపు బి) పడమటి వైపు
సి) దక్షిణం వైపు డి) ఉత్తరం వైపు
29. విలియం లాంబ్టన్ ప్రపంచంలోనే ముఖ్యమైన భౌగోళిక సర్వే చేసిన సంవత్సరం?
ఎ) 1802 బి) 1702
సి) 1902 డి) 1752
30. ఒక ప్రదేశ ఎత్తును నిర్ధారించేది?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) సముద్ర మట్టం డి) భూమధ్యరేఖ
31. తూర్పు ముఖంగా నిలబడిన వారికి పడమర ఏ దిక్కులో ఉంటుంది?
ఎ) కుడిచేతి వైపు
బి) ఎడమచేతి వైపు
సి) వెనుక వైపు డి) ఏదీకాదు
32. ఒక స్థానం నుంచి సాపేక్షంగా చెప్పేది?
ఎ) దిక్కు బి) వ్యవస్థ
సి) సంబంధం డి) మూల
33. మాన చిత్రాలపైన దూరాలను సూచించడానికి ఉపయోగించేది?
ఎ) దూరం బి) దిక్కులు
సి) స్కేలు డి) ఏదీకాదు
34. 1. సె.మీ. = 200 కి.మీ. స్కేలును ఉపయోగించి భారతదేశం గీయబడింది. ఈ స్కేలును ఉపయోగించి కొలిస్తే కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు సుమారు 16 సె.మీ. కొలత ఉంది. అయిన కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న దూరం?
ఎ) 3000 కి.మీ. బి) 3200 కి.మీ.
సి) 3600 కి.మీ. డి) 1600 కి.మీ
35. ప్రాచీన కాలంలో ప్రఖ్యాత భూగోళ శాస్త్రవేత్త?
ఎ) టాలమి బి) లాక్
సి) రూసో డి) సైరస్
36. అక్షాంశాలు, రేఖాంశాలను సరిగా గీయడానికి గ్రీకులకు పట్టిన సమయం?
ఎ) 1000 సం.రాలు
బి) 2000 సం.రాలు
సి) 3000 సం.రాలు
డి) 4000 సం.రాలు
37. భారతదేశ సర్వేయర్‌గా మొదట ఎవరు నియమితులయ్యారు?
ఎ) జేమ్స్–1 బి) జేమ్స్ రెన్నెల్
సి) జేమ్స్ సన్నీల్ డి) జేమ్స్ విలియం
38. నేటి కాలంలో దేశ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడానికి విస్తృతంగా ఉపయోగపడుతున్నవి?
ఎ) పటాలు బి) చిత్రాలు
సి) సినిమాలు డి) శిల్పాలు
39. కొండలు, నదులు, పీఠభూములు వంటివి చూపించే పటాలు ఏవి?
ఎ) భౌతిక పటాలు
బి) రాజకీయ పటాలు
సి) ఆర్థిక పటాలు
డి) జనాభా పటాలు
40. 16వ శతాబ్దంలో ప్రముఖ వర